RNI. No. TELTEL /2022/ 89348




మన వార్తలు.. మన సమాచారం.. మన విశేషాల మాగాణ.. మన..

# తెలంగాణ అవతరణ

ఆత్మ గౌరవ అక్షర సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 4 సంచిక : 110 | పెద్దపల్లి | ఎడిటర్ : పి. రామకృష్ణ | బుధవారం, ఏప్రిల్,15, 2026 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

## ఆ నల్లికుట్లోళ్లను గోతిలో పాతి పెట్టండి..

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం హాట్ కామెంట్స్



హైదరాబాద్: రక్తం చిందకుండా యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మా గాంధీ నిరూపిస్తే, ఆ గొప్ప దేశాన్ని అద్భుతంగా పరిపాలించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుపొచ్చువచ్చని నిరూపించింది డా.బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఈ దేశానికి రెండు కళ్లలో ఒకటి మహాత్మగాంధీ అయితే మరో కన్ను డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మంత్రులతో కలిసి సీఎం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.

అంబేద్కర్ వల్లే తెలంగాణ ఏర్పాటు..: విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు. ప్రపంచ దేశాలలోని పేరెన్నిక గల యూనివర్సిటీల్లో చదివి వచ్చిన అంబేద్కర్ ఆలోచన విధానమే ఇవాళ భారతదేశం ఆలోచన అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాపాలన విధానం అని, తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రాజ్యాంగంలో పెట్టిన ఆర్టికల్ 3 అని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల పిల్లలే ముందుండి ప్రత్యేక పాత్ర పోషించారు. అంబేద్కర్?తో పాటు ఇవాళ గద్దర్?ను గుర్తు చేసుకోవాలన్నారు. గద్దర్ తన కాలికి గజ్జె కట్టి గొంగడి భుజాన వేసి తెలంగాణ పల్లెల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు. ఈ చరిత్రను సమాజం మరిచిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందన్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతం ఈ నినాదం రణనినాదమై తెలంగాణ పల్లెల్లో మార్మోగి రాష్ట్రాన్ని సాధించుకునేలా చేసిందని ఈ గీతమే ఇప్పుడు రాష్ట్ర గీతంగా అవతరించిందన్నారు.

గత ప్రభుత్వంలో దళితులంటే ఓర్వలేదు..: తెలంగాణ వచ్చిన మొదటి పదేళ్లలో ఉద్యమంలో ముందున్న వారి పరిస్థితి ఎలా ఉంది? గద్దర్, అందెశ్రీ లాంటి వారి పరిస్థితి ఎలా ఉందని ఆలోచించాలన్నారు. గత పాలకులు ఎన్నికల్లో ఏదేదో హామీలు ఇచ్చారు. కానీ మంత్రివర్గంలో దళితులు, గిరిజనులకు వారిచ్చిన ఇచ్చిన స్థానం ఏంటో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఆనాడు మంత్రి వర్గంలో ఏ జాతికి ఎంత స్థానం ఉంది? ఈనాడు మంత్రి వర్గంలో ఎంత స్థానం ఉందో మీరే లెక్క చెప్పాలన్నారు. ఒక స్పీకర్‌తో పాటు నలుగురు మంత్రులు, విప్‌లలో దళితులు, గిరిజనులకు ఇంతటి ప్రాతినిథ్యం ఉమ్మడి రాష్ట్రంలోనైనా దక్కలేదన్నారు. భట్టి విక్రమార్క సీఎల్పీ లీడర్‌గా ఉంటే ఓర్వలేక అవమానకర రీతిలో అతడిని తొలగించిన చరిత్ర మన కళ్లముందే ఉందన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే అవమానకరంగా మాట్లాడుతున్నారు. ఒక దళిత బిడ్డ ఆర్థిక మంత్రిగా, వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా ఉండకూడదా? ఒక దళిత బిడ్డను అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని కొంత మంది అసెంబ్లీకే రావడం లేదంటే దళితుల పట్ల గౌరవం ఏపాటిదో ఓ సారి ఆలోచన చేయాలన్నారు. అందువల్ల వారి చేత మోసం, అవమానానికి గురైందో అదే జాతి బిడ్డను అధ్యక్ష నాకు మైక్ ఇవ్వమని అడిగే పరిస్థితి ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. 110 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ గా దళితులకు అవకాశం ఇచ్చామన్నారు.

## అంబేద్కర్‌కు మోడీ నివాళులు

### దేశ నిర్మాణాంలో అంబేద్కర్ కృషి అపూర్వమని వెల్లడి



న్యూఢిల్లీ,ఏప్రిల్14 : డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు.

దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.

మరోవైపు అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్ర ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేద్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు

## నావికా దిగ్బంధనం మొదలైందిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్‌కు అణు ఆయుధాలు ఎప్పటికీ ఉండబోవని, ఆ దేశాన్ని కట్టడి చేసేందుకు అమెరికా నావికా దళం దిగ్బంధనం కూడా ప్రారంభించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఓవల్ ఆఫీస్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్‌తో వివాదానికి ప్రధాన కారణం అణు సామర్థ్యమేనని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడానికి ఇరాన్ ముందుకు వస్తోందని, అయితే అణుబాంబును వదులుకునే షరతుకు అంగీకరించాల్సిందేనని స్పష్టం చేశారు. "ఇరాన్‌కు అణు ఆయుధాలు ఉండకూడదన్నదే మా ప్రధాన ఉద్దేశం. ఈ విషయంలో వాళ్లు అంగీకరించలేదు. కానీ, త్వరలోనే వారు అంగీకరిస్తారని నేను భావిస్తున్నాను. ఒకవేళ ఒప్పుకోకపోతే ఎలాంటి ఒప్పందం ఉండదు" అని ట్రంప్ అన్నారు. చర్చల కోసం ఇరాన్ తమను సంప్రదించిందని, ఒప్పందం చేసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందని ఆయన తెలిపారు.నావికా దిగ్బంధనం ఉదయం 10 గంటలకు ప్రారంభమైందని ట్రంప్ ధ్రువీకరించారు. "ప్రపంచాన్ని ఇరాన్ బ్లాక్‌మెయిల్ చేస్తోంది. దానిని మేము జరగనివ్వం. అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దిగ్బంధనం ఇరాన్‌ను చర్చల వైపు మళ్లించడంతో పాటు ప్రపంచ ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి కూడా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. హార్మూజ్ జలసంధిపై అమెరికా ఇంధన అవసరాల కోసం ఆధారపడటం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. "మాకు ఆ జలసంధి అవసరం లేదు. మాకు కావాల్సిన చమురు, గ్యాస్ మా వద్దే ఉన్నాయి. కానీ ప్రపంచానికి అది అవసరం" అని అన్నారు.ఇప్పటికే ఇరాన్ నావికాదళం, వాయుసేన, గగనతల రక్షణ వ్యవస్థలు, రాడార్ వ్యవస్థలు పూర్తిగా నాశనమయ్యాయని ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## భానుడి భగభగ

### అల్లాడుతున్న ప్రజలు
### 40 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు
### బయటకు రావాలంటేనే జంకుతున్న జనం



వరంగల్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో భానుడు ప్రతాపం చూపిస్తు న్నాడు. వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగ డంతో నిప్పుల కొలిమిని తలపిస్తోన్నది. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, చిరు వ్యాపారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం కాకముందే రోడ్లు నిప్పుల కొలిమిలా మారుతుండడంతో జనజీవనం స్తంభించిపోతున్నది. వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. అగ్నిధారలు కురుస్తున్నట్లు ఉన్న వాతావరణంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మున్ముం దు ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. రాబో యే మరో మూడు నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశముందని, ఉమ్మడి జిల్లాలో 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదవుతాయని ఇప్పటికే ఐఎండీ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రయాణాలు వాయి దా వేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

తప్పనిసరి అయితే తప్పా బయటకు రావొద్దని, వృద్ధులు, చిన్నారులు, రోగులు జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుం డా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో వారం రోజులుగా 39 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు చేరుకోవడంతో మానుకోటతో పాటు డోర్నకల్, మరిపెడ, కేసముద్రం, తొర్రూరు పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో ప్రజలు బయటకు రావాలంటే బయపడుతున్నారు. ఎండ తీవ్రత, ఉక్కపోత వల్ల ఫ్యాన్‌లు, కూలర్లు, ఏసీల వాడకం విపరీతంగా పెరిగింది.

### అల్లాడుతున్న ప్రజలు
### 40 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు
### బయటకు రావాలంటేనే జంకుతున్న జనం

వరంగల్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో భానుడు ప్రతాపం చూపిస్తు న్నాడు. వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగ డంతో నిప్పుల కొలిమిని తలపిస్తోన్నది. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, చిరు వ్యాపారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం కాకముందే రోడ్లు నిప్పుల కొలిమిలా మారుతుండడంతో జనజీవనం స్తంభించిపోతున్నది. వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. అగ్నిధారలు కురుస్తున్నట్లు ఉన్న వాతావరణంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మున్ముం దు ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. రాబో యే మరో మూడు నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశముందని, ఉమ్మడి జిల్లాలో 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదవుతాయని ఇప్పటికే ఐఎండీ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రయాణాలు వాయి దా వేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

తప్పనిసరి అయితే తప్పా బయటకు రావొద్దని, వృద్ధులు, చిన్నారులు, రోగులు జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుం డా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో వారం రోజులుగా 39 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు చేరుకోవడంతో మానుకోటతో పాటు డోర్నకల్, మరిపెడ, కేసముద్రం, తొర్రూరు పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో ప్రజలు బయటకు రావాలంటే బయపడుతున్నారు. ఎండ తీవ్రత, ఉక్కపోత వల్ల ఫ్యాన్‌లు, కూలర్లు, ఏసీల వాడకం విపరీతంగా పెరిగింది.



# సంపాదకీయం

## ఒకే ఒక్క శాతం మంది దగ్గర 40 శాతం సంపద

దేశఆదాయంలో 58%.. ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది. భారత్‌లోని 40శాతం సంపద అంతా ఒకే ఒక్క శాతంమంది సంపన్నుల వద్ద ఉంది. భారత్‌లో ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారు. స్థూల జాతీయాదాయం పెరుగుతున్నప్పటికీ చాలా దేశాల్లో ఆర్థిక అసమానతలు మాత్రం ఆశించిన స్థాయిలో తగ్గడం లేదని తాజా అధ్యయనమొకటి వెల్లడించింది. 2023నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు సగం జనాభా.. ఆదాయ అసమానతలు పెరిగిన దేశాల్లోనే ఉందని పేర్కొంది. 1990తో పోలిస్తే మాత్రం అంతర్జాతీయ జనాభాలో 94శాతం మంది స్థూల జాతీయాదాయం పెరిగిందని తెలిపింది. దేశాల్లో, దేశాల మధ్య అసమానతలను తగ్గించడం ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో (ఎస్‌డీజీ) పదోది. దాన్ని సాధించడంలో ప్రపంచ పురోగతిని గుర్తించేందుకు ఫిన్లాండ్‌లోని ఆల్టో విశ్వవిద్యాలయం సహా పలుఇతర సంస్థలకు చెందిన పరిశోధకులు భారత్, బ్రెజిల్, చైనా తదితర దేశాల్లో ఉమ్మడిగా తాజా అధ్యయనాన్ని నిర్వహించారు. సంబంధిత వివరాలు 'నేచర్ సస్టెయినబిలిటీ' అనేజర్నల్‌లో ప్రచురితమయ్యాయి. అందులోని వివరాల ప్రకారం..2023 నాటికి ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది.. అసమానతలు తగ్గిన దేశాల్లో నివసిస్తున్నారు. – నాలుగింట ఒక వంతు మంది.. 1990తో పోలిస్తే ఆదాయం, అసమానతలు రెండూ గణనీయంగా పెరిగిన ప్రాంతాల్లో ఉన్నారు. ఉత్తర భారత దేశంలో అసమానతలు స్థిరంగా ఉన్నాయి. దక్షిణ భారత రాష్ట్రాల్లో మాత్రం సమ్మిళిత పురోగతి కనిపించింది. ప్రజారోగ్యం, విద్య, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడులు పెరగడం, ఆర్థికాభివృద్ధి అందుకు దోహదపడ్డాయి. బ్రెజిల్‌లో పేద కుటుంబాలకు నగదు బదిలీ పథకాలు అసమానతలను తగ్గించేందుకు ఉపకరిస్తున్నాయి పేదలు మరింత పేదరికంలో కూరుకుపోతున్నారు" అన్న వాదన ఎన్నో ఏళ్లుగా ఉంది. ప్రస్తుతం జపాన్‌ను సైతం అధిగమించి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగినప్పటికీ మన దేశంలో ఆర్థిక అసమానతలు ఏ మాత్రం తగ్గడం లేదు. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంత ఆర్థిక అసమానత భారత్‌లో ఉందని వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026లో పేర్కొన్నారు. ఆ రిపోర్ట్ ప్రకారం.. దేశంలోని 40 శాతం సంపద ఒకే ఒక్క శాతం మంది వద్ద ఉంది. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026 అంచనాలను విశ్లేషకులు లుకాస్ చాన్సెల్, రికార్డో గోమెస్ కరెరా, రోవైదా మోష్రిఫ్, థామస్ పికెట్టి ఎడిట్ చేసి, ప్రచురించారు. ఇటీవలి కాలంలో అసమానతలు తగ్గే సూచనలు కనపడకుండాపోయాయని ఆ రిపోర్టు తెలిపింది. భారత్‌లోని అత్యంత సంపన్న 10% వర్గం సుమారు 65% సంపదను పొందుతోందని నివేదిక తెలిపింది. ఆదాయ అసమానలతు కూడా మామూలుగా లేవు. దేశ ఆదాయంలో 58% ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది. కిందిస్థాయిలో ఉన్న50% వర్గం వారికి దేశ ఆదాయంలో కేవలం 15% మాత్రమే దక్కుతోంది. 2014 నుంచి 2024 వరకు దేశంలోని సంపన్న టాప్10% వర్గం, బాటమ్‌లోని 50% వర్గం మధ్య ఆదాయం వ్యత్యాసం స్థిరంగా ఉందని నివేదిక తెలిపింది. అంటే పదేళ్ల క్రితం దేశంలో అసమానతలు ఎలా ఉండేవో ఇప్పుడూ అలానే ఉన్నాయి. భారతదేశంలో సగటు వార్షిక ఆదాయం పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 6,200 యూరోస్, అంటే దాదాపు రూ. 6.49 లక్షలు. సగటు సంపద పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 28000 యూరోస్. మహిళల శ్రమ భాగస్వామ్యం 15.7% మాత్రమే ఉందని, గత దశాబ్దంలో పెరుగుదల లేకపోయిందని నివేదిక తెలిపింది. ఇక మొత్తంగా భారతదేశంలో ఆదాయం, సంపద, లింగ పరమైన అసమానతలు అధికంగా కొనసాగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక విభేదాలుస్పష్టంగా ఉన్నాయని ఇది సూచించింది. 140 కోట్ల జనాభాలో దాదాపు 100 కోట్ల మంది తమ ఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. మరోవైపు స్థిరమైన ఆదాయంతో స్వేచ్ఛగా ఖర్చు చేయగలిగే వారు కేవలం 13–14 కోట్ల మంది మాత్రమేనని ఈ అధ్యయనం సూచిస్తోంది. అంటే భారత మార్కెట్‌ను అర్థం చేసుకోవాలంటే కేవలంజనాభా పరంగా కాకుండా, ప్రజల ఆదాయ స్థాయిలను, ఖర్చు విధానాలను విశ్లేషించడం అవసరం. భారత్‌లో ఆర్థిక అసమతుల్యత గణనీయంగా ఉంది. నగరాల్లో ఉన్నత, మధ్య తరగతులకు మంచి ఆదాయ వృద్ధి కనిపిస్తున్నా, గ్రామీణప్రాంతాల్లో ఇంకా తక్కువ ఆదాయ స్థాయిలు కొనసాగుతున్నాయి. ఆదాయ వ్యవస్థ మెరుగుపడకపోతే వినియోగదారుల ఖర్చు సామర్థ్యం పెరగదు. దేశంలో చాలా మంది అనిశ్చిత ఉపాధిపై ఆధారపడటంతో, నిర్దిష్ట ఆదాయ స్థాయిని చేరుకోవడం కష్టమవుతోంది. 100 కోట్ల మంది వినియోగదారులు వ్యక్తిగతఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. వీరి ఆదాయం ప్రధానంగా ఆహారం, వైద్యం, విద్య వంటి అవసరాలకే సరిపోతోంది. విలాస వస్తువులు, గృహోపకరణాలు, వినోదం, టూరిజం వంటి విభాగాల్లో వీరు పెద్దగా ఖర్చు చేయడం లేదు. ఈ వాస్తవం మార్కెట్ వ్యూహాలపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. మధ్యతరగతి, ఉన్నత వర్గాలే లక్ష్యం. భారతమార్కెట్‌ను అనేక కంపెనీలు మధ్యతరగతి, ఉన్నత వర్గాలను లక్ష్యంగా పెట్టుకుని అభివృద్ధి చేశాయి. అయితే,వినియోగ సామర్థ్యం పరంగా చూస్తే, తక్కువ ఆదాయం గల వినియోగదారులు పెద్ద సంఖ్యలో ఉన్నందున, మార్కెట్ వ్యూహాలను పునరాలోచించాల్సిన అవసరం ఉంది. ప్రీమియం ఉత్పత్తులతో పాటు, బడ్జెట్ –ఫ్రెండ్లీ ప్రోడక్ట్స్, స్థిరమైన ధరల వ్యూహాలు, ఫైనాన్స్– ఆధారిత వినియోగ మోడల్స్ ద్వారా ఈ వర్గాన్ని ఆకర్షించే మార్గాలను పరిశీలించాలి. భారత మార్కెట్ వృద్ధి కొనసాగాలంటే కేవలం ఉన్నత ఆదాయ వర్గాలను లక్ష్యంగా పెట్టుకోవడం సరిపోదు. తక్కువ ఆదాయ గల వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకుని, వారికి అందుబాటులో ఉండే ఉత్పత్తులు, సేవలు రూపొందించాలి. సరసమైన ధరల్లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి తేవడం, ఈఎంఐ లేదా ఫైనాన్స్ మోడళ్లను ప్రవేశపెట్టడం, గ్రామీణ మార్కెట్లకుచేరువ కావడం ద్వారా వినియోగదారుల స్థాయిని విస్తరించుకోవచ్చు. డిజిటల్ విస్తరణ ద్వారా కూడా ఈ వర్గానికి మార్కెట్‌ను మరింతచేరువ చేయొచ్చు. ఈ మార్గాల్లో వ్యూహాలు అమలు చేస్తే తక్కువ ఆదాయంగల వినియోగదారుల ఖర్చు సామర్థ్యం పెరిగి, భారత ఆర్థికవృద్ధికి కొత్త దిశలో ఉత్సాహం లభించవచ్చు. ఆర్థిక అసమతుల్యతను అధిగమించాలంటే ఉపాధి కల్పన సరైన పరిష్కారంగా పరిగణించాలి. ప్రజల ఆదాయాన్ని పెంచేలా.. ప్రభుత్వ కార్యక్రమాలు.. ఉద్యోగ కల్పన పెంచడం, కార్మిక వేతనాలు పెంచడంతోపాటు, స్థిరమైన ఉపాధి అవకాశాలను పెంచడం, వ్యవసాయాన్ని ఆదాయ వృద్ధి మార్గంగా తీర్చిదిద్దేందుకు ఆధునికీకరణ, గోదాములు, ప్రత్యక్ష మార్కెటింగ్ విధానాలు అవసరం. వినియోగదారుల మార్కెట్ విస్తరణపై దృష్టి పెట్టడం అత్యవసరం. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వృద్ధిని సాధించవచ్చు.

# అంబెడ్కరా... నిను మరువది ఈ దేశం

### - కోల్ బెల్ట్ లో ఘనంగా బాబ సాహెబ్ జయంతి వేడుకలు - త్వరలో రామగుండంలో అంబెడ్కర్ నాలెడ్జ్ సెంటర్: మంత్రి శ్రీధర్ బాబు - దళిత వాడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ - మాల సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ - అంబేద్కర్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం:







తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 14: అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రామగుండం నగరంలో త్వరలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఐ టి , పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మునిసిపల్ టి జంక్షన్ వద్ద మంగళ వారం నిర్వహించిన అంబేద్కర్ జయంతోత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎ ఎస్ , ఐ పి ఎస్ , గ్రూప్ వన్ , టూ , త్రీ , ఫోర్ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి స్థానిక నిరుపేద అభ్యర్థులు వ్యయ ప్రయాసల కోర్చి ఢిల్లీ, హైద్రాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికుడైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు. స్థానిక ఎం ఎల్ ఎ విజ్ఞప్తి మేరకు నాలెడ్జ్ సెంటర్ తో పాటు అనువైన స్థలాన్ని గుర్తించి అంబేద్కర్ కమ్యూనిటి హాల్ కూడా నిర్మిస్తామని ఇందుకు అవసరమైన నిధులు కూడా సమకూరుస్తామని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే బాబా అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయశీ జరగాలని , మహిళల గౌరవం , ఆత్మాభిమానశీ ఇనుమడించాలనే అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా తమ ప్రభుత్వ పథకాల రూపకల్పన జరుగుతున్నదని అన్నారు. రామగుండం నగరంలో దళిత వాడలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ రెండేళ్ల కాలంలో 14 కోట్ల రూపాయలు , సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా బ్యాంక్ లింకేజీ కింద మరో 14 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని వెల్లడించారు. ఇంకా ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. పార్టీల కతీతంగా అర్హులశీదరికీ ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేస్తామని అన్నారు. రామగుండం నగర ప్రజలు డైనమిక్ వైబ్రెంట్ అని అభివృద్ధి, సంక్షేమానికి సంబందించి మంచి సూచనలు చేస్తే వాటిని ప్రభుత్వ పరంగా ముందుకు తీసుకెళతామని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన ఘనత డా. బి . ఆర్ . అంబేద్కర్ దని అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ నిరుపేదలకు , మహిళలకు సంక్షేమ ఫలాలు దక్కేలా పని చేస్తున్నామని అన్నారు. రామగుండం నగరంలో ఇప్పటికే 2300 మందికి ప్రయోజనం కలిగేలా రూ 15 కోట్ల రూపాయల సబ్సిడీ రుణాలు మంజూరు చేశామని అన్నారు. మహిళలు ముందుకు వస్తే ?30లక్షల నుండి ?3.00 కోట్ల రూపాయల వరకు కూడా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన ప్రోత్సాహిస్తామని అన్నారు. దళిత వాడల్లో అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సిమ్స్ వైద్య కళాశాలకు వెళ్ళే దారిలో సింగరేణి అధీనం లో ఉన్న నిరుపయోగ స్థలాన్ని అంబేద్కర్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ పార్కులో రెండు అంతస్థులపైన 20 అడుగుల ఎత్తు లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. రెండతస్థుల భవనాన్ని నాలెడ్జ్ సెంటర్ గా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఎన్ టి పి సి స్వాధీనం లో ఉన్న ఖాజిపల్లి లోని 16 ఎకరాల స్థలం అప్పగిస్తే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కు శాశ్వత భవనం నిర్మిస్తామని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని పిలుపు నిచ్చారు. సభాధ్యక్షులు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నామ మాత్రంగా నిర్వహించే వారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కేవలం ఒక వ్యక్తిగా కాకుండా, కోట్లాది మంది ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో బిజీ కార్యక్రమాలున్నప్పటికీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు అత్యంత ప్రాధాన్యమిస్తూ రామగుండం నగరంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నశీదుకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరం పై శ్రీధర్ బాబుకు అభిమానం ఎక్కువని అన్నారు. రామగుండం నగర అభివృద్ధికి ఏమీ అడిగినా కాదనకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి మంజూరు చేయిస్తారని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధార పడకుండా తమ కాళ్ళ మీద తాము నిలదొక్కుకోవాలని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అవకాశం కల్పించారని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన సదవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు , పేదలు పైకెదగాలని అన్నారు. కాగా ఈ సందర్భంగా భారత రాజ్యాంగం లోని ముఖ్య లక్షణాలను పేర్కొంటూ మాజీ బి సి కమిషన్ ఛైర్మన్ బి. సి. రాములు రూపొందించిన పుస్తకాన్ని సభికులకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అంబేద్కర్ ప్రజలకు కల్పించిన హక్కులు , భాద్యతలు రాజ్యాంగశీ గొప్పతనం ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , కమిషనర్ అరుణ శ్రీ తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా సభికులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. మేయర్ , కమిషనర్ స్వయంగా వడ్డించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేసిన ఘనమైన ఏర్పాట్లను , భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాల పుస్తకాన్ని పంపిణీ చేయాలనే ఆలోచనను మంత్రి , ఎం ఎల్ ఎ అభినందించారు. మంచి కార్యక్రమంగా అభివర్ణించారు. ఇదిలా ఉండగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో సభా ప్రాంగణంలో అరైవ్ -- అలైవ్ కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రత పై అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ పై తెలంగాణ కళాజాతాల బృందం ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో పాటు పలువురు కార్పొరేటర్లు , రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, ఎసిపి ఎం . రమేష్ , సి ఐ ఇంద్రసేనా రెడ్డి, సింగరేణి ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్ తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు , ఉత్సవ కమిటీ ప్రతినిధులు కాంపెల్లి సతీష్, మైస రాజేష్, న్యాతరి రాయమల్లు, కొంకటి లక్ష్మణ్, పోశం, వివిధ పార్టీల నాయకులు, మెప్మా ఆర్ పి లు, అంగన్ వాడీ కార్యకర్తలు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాల సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన కార్పొరేటర్ నెలకంటి రాము

భారత రాజ్యాంగ నిర్మాత, బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో 38 వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గోదావరిఖనిలోని ఫైవ్ ఇంక్లైన్ చౌరస్తా నుండి ఘనంగా ప్రారంభమై వాడ వాడల తిరుగుతూ ఖని ప్రధాన చౌరస్తా వరకు ఘనంగా ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ నెలకంటి రాము మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమసమాజ స్థాపకుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. అణగారిన వర్గాల గళమై, దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ధీశాలి ఆయన. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీన్ చానల్, అంబులెన్స్, కోసం సిగ్నలింగ్!

హైదరాబాద్, : హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని దష్టిలో పెట్టుకుని... అంబులెన్సులు, అత్యవసర సేవలు, ప్రముఖుల వాహనాల కోసం ప్రత్యేక సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. ఆయా వాహనాలు సిగ్నల్‌కి సమీపింలోకి రాగానే.. ఆటోమేటిక్‌గా గ్రీన్ సిగ్నల్ పడేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులె న్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుంద ని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుం డా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు. హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబ రు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటు తో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక..

ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ. 70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు.



# ప్రపంచంలోనే గొప్ప మహనీయుడు అంబెడ్కర్

## - ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ -

## సింగరేణి ఘనంగా బాబా సాహెబ్ జయంతి ఉత్సవాలు



తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 14:డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం సింగరేణి అర్జీ.1 యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా అర్జీ .1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, యస్.సి, యస్.టి ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోషియోషన్స్ నాయకులు హాజరయి ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జిఎం కార్యాలయం వరకు కళాకారులు డిజే తో భారి ర్యాలి నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జియం కార్యలయ ఆవరణలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి ముఖ్య అతిథులు, యస్.సి, యస్.టి, బిసి సంఘం సభ్యులు, ఉద్యోగ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించడము జరిగినది.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభావేదిక వద్ద అంబేద్కర్ ఆశయ సాదన కొరకు వ్యక్తలు ఉపన్యాసాలు చేసారు. ఈ సందర్భంగా బారి కేకును కోసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా వివిధ పాఠశాలల విధ్యర్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణి చేసారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సింగరేణి సాంస్కృతిక కళాకారులు మరియు సేవా సభ్యుల నృత్యాలు, గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భమును పురస్కరించుకుని అర్జీ .1 జిఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ తన జీవిత ఆశయ సాధనలో చిన్నప్పటి నుండి ఎంతో వివక్షకు గురయి అంగ్లేయుల పాలనలో ఉన్నత విద్యను అభ్యసించి మన బావి తరాల భవిష్యత్తు కొరకు తిరుగులేని భారత రాజ్యంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. భారత దేశంలోని వివిధ మతాలు, వర్గాలు, కుల వ్యవస్థలు చిన్న పెద్ద అనే తార తమ్యం లేకుండా దేశ ప్రజలందరు సమఖ్యంగా, ఐఖ్యతతో ఉండి దేశానికి, రాష్ట్రానికి మరియు సింగరేణి సంస్థకు అదర్శంగా ఉండాలన్నారు. ఎన్నో సంవత్సరములుగా అణగారిన వర్గాలకు అశజ్యోతీగా రాజ్యంగాన్ని వ్రాసి దానిని అమలు చేసిన గొప్ప మహానీయుడని ప్రపంచ దేశాలు వారిని స్ఫూర్తిగా తీసుకొనుచున్నవని తెలిపారు. అదేవిదంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్జీ.1 ఏరియాలోని జి.డి.కే 1 అండ్ 3, 2అండ్ 2ఏ, ఓసి- 5, 11 ఇంక్లైన్ అన్ని గనులు మరియు డిపార్ట్ మెంట్స్ లలో వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగినది.

ఈ కార్యక్రమములో ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ రంగు శ్రీను, కె. చంద్ర శేఖర్(యస్.ఓ టు జియం), ఎం. రవీందర్ రెడ్డి (పర్సనల్ మేనేజర్), అధికారుల సంఘం నాయకులు కోలా మల్లేష్, లైజెన్ ఆఫీసర్లు దొంత వెంకటేశ్వర్లు, డాక్టర్ కారమ్ పద్మ, చిలుక శ్రీనివాస్, నాయకులు జనగామ నర్సయ్య, ఆరెపల్లి హరీష్, జైపాల్ జాదవ్, బానోత్ ప్రవీణ్, సీనియర్ పి.ఓ హనుమంత రావు, పెద్ద ఎత్తున ఉద్యోగులు అసోసియేషన్ సభ్యులు పాల్గోన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కందుల సంధ్య రాణి ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు



(తెలంగాణ అవతరణ ప్రతినిధి గోదావరిఖని)అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని మునిసిపల్ ఆఫీసు వద్ద గల అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉత్సవ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా కన్వీనర్ జక్కుల నరహరి ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జనగామ, లక్ష్మీ నగర్,తిలక్ నగర్ మండలాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజీపేట శివాజీ రామగుండం మున్సిపల్ మాజీ కార్పొరేటర్ కృష్ణ ముదిరాజ్, తిలక్ నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్, జనగామ శివరామకృష్ణ, మచ్చ విశ్వాస్, రామ్, అశోక్, బుంగ మహేష్, ఇరుగురాల శివ, అందే రాజకుమార్, కాశిపేట సంతోష్, వంగ రవి, మామిడి వీరేశం, అంకార్, భరత్ ల తో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని జనగామ, స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు బీజేపీ పార్టీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, తడగొండ నరసయ్య, గుండబోయిన భూమయ్య, ఊరగొండ అపర్ణ, మామిడి వీరేశం ఇరువురాల శివ, వెల్తూరి రజిత - రాజయ్య, జక్కుల పద్మ - ప్రవీణ్, జక్కన బాలు, సిలారపు కళ్యాణ్, బియ్యాల మహేందర్, మీస వికాస్, బండారి శ్యాం పటేల్, జనగామ సాగర్, హనుమాన్ల వెంకటేష్, అంకరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



తెలంగాణ అవతరణ, ఏప్రిల్ 14:గత నెల 23వ తేదీ రోజున గుండెపోటుతో మరణించిన గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు కొయ్యడ శ్రీనివాస్ కుటుంబానికి సంఘ సభ్యుల ద్వారా సేకరించినటువంటి ?31,600/-రూపాయలను తన పిల్లల పేరుమీద కిసాన్ వికాస పత్రం ఫిక్స్ బాండ్ చేసి ఇద్దరి పిల్లల పేరు మీద వారి భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా మంగళవారం ?62,000/-రూపాయల విలువగల బాండ్లను, 25 కేజీల బియ్యాన్ని ఎర్ర ఆంజనేయులు, ?2000/- రూపాయలు నిత్య అవసర వస్తువుల కోసం మహర్షి కలర్ ల్యాబ్ శ్రీనివాస్ తన భార్య, పిల్లలకు ఇవ్వడం జరిగింది.ఇలా డబ్బులు ఫిక్స్ చేయడం పట్ల కుటుంబ సభ్యులు సంఘానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, గుడెల్లి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీధర్ గౌడ్, రామగిరి శ్రీనివాస్, గౌడ రమేష్, ఎర్ర కళ్యాణ్, గడ్డం బ్రహ్మచారి, రెడ్డిశ్యాంప్రసాద్ ,గడమల్ల రఘు, గడ్డం సామిల్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బోథ్‌లో ఘనంగా అంబెడ్కర్ జయంతి వేడుకలు...

బోథ్, : రాజ్యాంగ రచయిత, భారత రత్న డా. బాబా సాహెబ్ అంబెడ్కర్ 135వ జయంతి సందర్భంగా బోథ్ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ప్రపంచ మేధావి డా. బాబా సాహెబ్ అంబెడ్కర్ భారతదేశంలో పుట్టడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడిగా అంబెడ్కర్ ని కొనియాడారు.

# అంబేద్కర్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం

## --టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

## ఆర్ జీవన్ ఉపాధ్యక్షులు వడ్డపల్లి శంకర్ ఆధ్వర్యంలో



(తెలంగాణ అవతరణ ప్రతినిధి గోదావరిఖని) ఈ మేరకు గోదావరిఖని టీబీజీకేస్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా 135 వ జయంతి నిర్వహించారు .. సందర్భంగా అధ్యక్షులు రాజిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం అనుసరిస్తు ప్రజలు జీవన విధానం కొనసాగిస్తున్నారని బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ గారి రాజ్యాంగం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారురాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని సింగరేణిలో కూడా అనేక హక్కులు అంబేద్కర్ గారి రాజ్యాంగం స్ఫూర్తితో కేసీఆర్ గారు సింగరేణి ఉద్యోగులకు అనేక హక్కులు సాధించి పెట్టారని పేర్కొన్నారు.ఆర్ జీవన్ ఉపాధ్యక్షులు వడ్డపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య పర్లపల్లి రవి జావిద్ పాషా. చెల్పూరి సతీష్. పొలాడే శ్రీనివాసరావు చల్లా రవీందర్ రెడ్డి దూట శేషగిరి కోండ్ర అంజయ్యజనగామ మల్లేష్ రోడ్డ సంపత్ పులిపాక శంకర్ సాయి చరణ్ పల్లె సురేందర్ మీస రాజు దిడ్డి లక్ష్మణ్ మురళి అప్సర్ పాష రెహమాన్ నరేష్ పటేల్ మహేందర్ రెడ్డి నూతి రాజకుమార్ భాస్కర్ కళాధర్ రెడ్డి ఆరిఫ్ సలీం టిప్పు సుల్తాన్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబం లేకుండా చేయడమే నా లక్ష్యం

## - అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట - అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటాను- ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

## వెల్లడి - కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణి పంపిణీ

తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 14: రామగుండం నియోజకవర్గంలో పేద కుటుంబం లేకుండా చేయడమే తన లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్గాం మండలానికి చెందిన 26, కళ్యాణ లక్ష్మి, 2 షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...అంతర్గాం మండలంలో ?2 కోట్లతో పాలకుర్తి మండలం లో ?2 కోట్లతో మహిళ భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ నగరానికి అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వెళుతున్న ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని, జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారు. అదేవిధంగా సింగరేణి ?25 కోట్లతో నిధులతో సింగరేణి క్వార్టర్స్ ఏరియాలో రూట్స్ మరియు డ్రైనేజి వేస్తున్నామని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గం



అభివృద్ధి ఈ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష

## 20న కెసిఆర్ జైతయాత్ర భారీ బహిరంగ సభకు తరలి రండి

### బిఆర్ఎస్ శ్రేణులకు ప్రజలకు మాజీ ఎమ్మెల్యే చందర్ పిలుపు

(తెలంగాణ అవతరణ ప్రతినిధి గోదావరిఖని)కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుతూకాంగ్రెస్ పాలన పై విసుకు చెంది 40 ఏళ్ల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సుదీర్ఘ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఈనెల 20 న జగిత్యాల లో జరిగే కేసీఆర్ చైత్ర యాత్ర బహిరంగ సభలో కెసిఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి చేరనున్నారని కెసిఆర్ బహిరంగ సభ సభను విజయవంతం చేసేందుకు రామగుండం నియోజకవర్గంలోని 60 డివిజన్లో నుండి అంతర్గాం పాలకుర్తి మండలాల నుండి సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ఇన్చార్జీలు మండల అధ్యక్షులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విసుకు చెందిన ప్రజలు మళ్లీ సీఎం కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని ప్రజలు




కాంగ్రెస్కు సరైన రీతిలో బుద్ధి చెబుతారని రామగుండం లో అరాచకాలతో రామగుండం మున్సిపల్ కమిషనర్ రామగుండం మండల తాసిల్దార్ అధికారులు పనిచేయడానికి ముందుకు రావడంలేదని దీంతో పనులు స్తంభించి ప్రజలు బాధలు పడుతున్నారని ప్రజల ఇబ్బందులు పట్టవని ఆరోపించారు ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సెంటినరీ బాప్టిస్ట్ చర్చి మూలరాతి మీద మనము నిర్మాణం చేసిన హనుమకొండ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సీనియర్ పాస్టర్ డాక్టర్ జీజే నిరంజన్ బాబు

(తెలంగాణ అవతరణ ప్రతినిధి వరంగల్ జిల్లా14) వరంగల్ జిల్లాలోని దేశాయిపేట సెంటినరీ బాప్టిస్ట్ చర్చి దేవాలయానికి మూలరాయి స్థాపన కార్యక్రమం చర్చి పాస్టర్ డాక్టర్ రావినూతల సుభాష్ అధ్యక్షతన మంగళవారం రోజున జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సీనియర్ పాస్టర్ డాక్టర్ జీజే నిరంజన్ బాబు దేవాలయ మూలరాయి స్థాపనను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేవాలయ నిర్మాణానికి క్రీస్తు యేసు మూలరాయిగా ఉన్నాడని ప్రత్యేకంగా సౌందర్యవంతమైన మూలరాతి మీద మనము నిర్మాణం చేయబడుచున్నామని తెలిపారు. మూలరాయి అంటే ఏసుక్రీస్తు ఆయన విశ్వాసుల ఆధ్యాత్మిక జీవితానికి సంఘ నిర్మాణానికి పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ దామర ఐజక్ వరంగల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ డాక్టర్ పుల్ల జగ్జీవన్ బాబ్జి బెంజిమెన్ ఆర్ మోజెస్ రవినందన్ జోయల్ విక్టర్ ఓయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జె.ఎస్. పరంజ్యోతి, మాజీ నేషనల్ వెజ్ బోర్డ్ చైర్మన్ జన్ను జకరయ్య , 3 వ డివిజన్ కార్పొరేటర్ షీభ అనిల్ , చర్చి అధ్యక్షులు పోగుల ప్రియతమ్, కార్యదర్శి జే ఎం సుధాకర్, కోశాధికారి జన్ను యోబు సంజీవ ,సహాయ కోశాధికారి జే కే దయాకర్, సంఘ సలహాదారులు జె.ఆర్ సాల్మన్ ,మహంకాళి కోర్నెలు, గిన్నారం బాబురావు ,భర్త పురం జయప్రకాష్, జేపీ ఏసు పాదం మరియు చర్చి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అభిమానుల్లో భారీ హైప్..!




పాన్ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా .. సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'స్పిరిట్' పై దేశవ్యాప్తంగా అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' లాంటి సెన్సేషనల్ సినిమాల తర్వాత సందీప్ రెడ్డి వంగా, ఇప్పుడు ప్రభాస్‌తో మాస్ ఎమోషనల్ పోలీస్ డ్రామా చేయబోతుండటంతో అభిమానుల్లో భారీ హైప్ నెలకొంది. భద్రకాళి పిక్చర్స్, టి-సిరీస్ సంయుక్తంగా ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రీ-ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తి కాగా, షూటింగ్ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాను 2026లో ప్రపం చవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ గురువారం రాత్రి 11 గంటలకు 'ది సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిల్మ్ స్పిరిట్' అనే 1 నిమిషం 31 సెకండ్ల గ్లింప్స్‌నువిడుదల చేశారు. ఈ వీడియోను తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ,మలయాళ భాషల్లో రిలీజ్ చేశారు. సౌండ్ థీమ్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసిన సందీప్ వంగా మార్క్ స్టైల్ గ్లింప్స్‌లో బలంగా కనిపించింది. ఐపీఎస్ ఆఫీసర్‌గా ఉన్న ప్రభాస్అరెస్ట్ అయ్యే సన్నివేశాలను కేవలం ఆడియో రూపంలో చూపించడం ఆసక్తికరంగా మారింది. ఇందులో ప్రకాశ్ రాజ్ వాయిస్‌తో..“వీడి గురించి విన్నాను యూనిఫాం ఉన్నా లేకపోయినా బిహేవియర్‌లో తేడా ఉండదు.. చూద్దాం ఈ ఖైదీ యూనిఫాంలో ఎలా ఉంటాడో!” అనేది వంగా రైటింగ్ శైలిని గుర్తు చేసింది. ఇక చివర్లో ప్రభాస్ చెప్పిన.. “మిస్టర్ సూపరింటెండెంట్.. నాకు చిన్నప్పటి నుంచి ఒక బ్యాడ్ హ్యాబిట్ ఉంది” అనే డైలాగ్ గ్లింప్స్ మొత్తానికే హైలైట్‌గా నిలి చింది. ఆ ఒక్క లైన్‌తోనే ఆయన పాత్ర ఇంటెన్స్‌గా, రఫ్‌గా ఉండబో తుందనేది స్పష్టమవుతోంది. సినిమా సౌండ్ డిజైన్‌పై మాట్లాడిన సందీప్ వంగా, “సాధారణంగా సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌ను చివర్లో జత చేస్తారు. కానీ 'స్పిరిట్'లో మేము ముందే 70 శాతం సౌండ్‌ట్రాక్‌ను సిద్ధం చేశాం. ఆ సౌండ్ ఆధారంగా షాట్లుప్లాన్ చేస్తున్నాం,” అని చెప్పారు. ఇది భారతీయ సినీ చరిత్రలో అరుదైన ప్రయోగమని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నా యి. ఈ సినిమాలో ప్రభాస్‌తో పాటు వివేక్ ఒబెరాయ్, త్రిప్తి దిమ్రీ, ప్రకాశ్ రాజ్, కాంచన వంటి ప్రముఖనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భారీ సెట్‌లు, టాప్‌టెక్నికల్ టీమ్, అత్యాధునిక యాక్షన్ సీక్వెన్సెస్‌తో సినిమా నిర్మాణం జరుగనుంది. ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజా సాబ్', 'ఫౌజీ' సినిమాలతో బిజీగా ఉన్నారు. వీటితోపాటు త్వరలోనే 'స్పిరిట్' షూటింగ్‌లో పాల్గొననున్నారు. సందీప్ వంగా ఈ ప్రాజెక్ట్‌ను సింగిల్ షెడ్యూల్‌లో పూర్తి చేయాలని భావిస్తున్నాడు. ఇక తర్వాత ప్రభాస్ లైనప్‌లో 'కల్కి 2898 AD 2', 'సలార్ 2' వంటి పెద్ద ప్రాజెక్ట్‌లు ఉన్నాయి.

# ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా




మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈసినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్– త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు.

కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలి మెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టు కుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది.

తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎం దుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశీ. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ – త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

# మళ్లీ సినిమాలు చేస్తా: ఇలియానా..



గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది.

ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి ఇవన్నీ నాకు చాలా ఇష్టం.నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు.

అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

# లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ థ్రిల్లర్‌తో సమంత



పెళ్లి తర్వాత కొంత విరామం తీసుకున్న స్టార్ హీరోయిన్ సమంత, ఇప్పుడు మరోసారి టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ మూవీలో నటిస్తూ సుదీర్ఘ విరామం అనంతరం ఆమె బిగ్ స్క్రీన్‌పై రీఎంట్రీ ఇవ్వనుంది. సమంత నటిస్తున్న తాజా చిత్రం'మాఇంటిబంగారం'.ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ని చిత్ర యూనిట్ విడుదల చేయగా, అది అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. సమంత పూర్తిగా మాస్ అవతార్‌లో కనిపించారు. ఓ బస్సులో చీరకట్టుతో, రగ్డ్ అండ్ సీరియస్ లుక్స్‌తో ఫైట్ చేస్తుండడం అందరిని ఆశ్చర్యపరిచింది.గతంలో ఎప్పుడు లేని విధంగా సమంత ఈ చిత్రంలో సందడి చేయనున్నట్టు తెలుస్తుంది. సామ్ డైలాగ్స్, యాక్షన్ సన్నివేశా లు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ మూవీపైఅంచనాలు పెంచేసింది.సాధారణంగా ఆమె నుంచి కనిపించే గ్లామర్‌కు భిన్నంగా, పవర్‌ఫుల్ యాక్షన్ క్యారెక్టర్‌లో సమంత కనిపిం చడంతో సోషల్ మీడియాలో వీడియో వైరల్‌గా మారింది. టైటిల్ వినడానికి ఫ్యామిలీ టచ్ ఉన్నట్టు అనిపించినా, సినిమా మాత్రం పూర్తిస్థాయి యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్నట్లు అర్థమవుతుంది. ఈ చిత్రానికి దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. 'ఓ బేబీ' వంటి సూపర్ హిట్ మూవీ తర్వాత సమంత–నందిని రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న మరో సినిమా కావడంతో అంచనాలు మరింత పెరిగాయి.కథను రాజ్ నిడిమోరు, వసంత్ మారిగంటి అందించగా, ఈ సినిమాను త్రలాల మూవీంగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక నటీనటుల విషయానికి వస్తే, 'కాంతారా ఛాప్టర్ 1' ఫేమ్ గుల్షన్ దేవయ్య, కన్నడ స్టార్ హీరో దిగంత్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సంగీతాన్ని సంతోష్ నారాయణన్ అందిస్తున్నారు, ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు మరింత బలం చేకూరుస్తుందని భావిస్తున్నారు. విశేషమేమిటంటే, 'మా ఇంటి బంగారం'లో సమంత బాడీ డబుల్స్ సహాయం లేకుండానే స్టంట్స్ చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే 'ది ఫ్యామిలీ మాన్ 2', 'సిటాడెల్' వంటి వెబ్ సిరీస్‌లలో యాక్షన్ పాత్రలతో మెప్పించిన సమంత, అదే జానర్‌ను ఈ సినిమాతో కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. సమంత చివరిసారిగా 2025లో కామెడీ హారర్ మూవీ 'శుభం'లో అతిథి పాత్రలో కనిపించగా, ఇప్పుడు ఫుల్ లెంగ్త్ లేడీ ఓరియెంటెడ్ సినిమాలో ప్రధాన పాత్రలో మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది.

# కొరియన్ భాషలో కూడా నటించాలనుందట..!

## హాట్ టాపిక్‌గా రష్మిక మందన్నా కామెంట్స్



బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా కాంబోలో వచ్చిన చిత్రం థామా. హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన ఈ మూవీ అక్టోబర్ 21న విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. మరోవైపు ఇటీవలే తెలుగులో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో ఫుల్ జోష్ మీదున్న రష్మిక ఓ ఆసక్తికర విషయాన్ని అభిమానులు, ఫాలోవర్లతో షేర్ చేసుకుంది. తన ఫిల్మోగ్రఫీలో భిన్నమైన సినిమాలుండేలా ప్లాన్ చేసుకునే రష్మిక కొరియన్ సినిమా చేయడంపై అడిగిన ప్రశ్నకు స్పందించింది. అవును.. కొరియన్ డ్రామా చేయాలనుకుంటున్నా. అవి చాలా ఫన్‌గా ఉంటాయి. కానీ వాళ్లు (మేకర్స్) నాకు ఏం ఇస్తున్నారనే దానిపై కూడా ఇది ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే నేను స్క్రీన్‌పై ఏం చేయగలనో మీకు తెలుసు..

కథ నాకు సెట్ అవుతుందనిపిస్తే కొరియన్ ప్రాజెక్ట్ చేసేందుకు రెడీనంటూ చెప్పుకొచ్చింది. నాకు కొరియన్ సినిమాలపై ప్రేమ కోవిడ్‌టైంలోనే మొదలైంది. కోవిడ్ సమయంలో నా చేతిలో చాలా టైం ఉంది కాబట్టి కొరియన్ డ్రామాల గురించి ఆలోచించడం మొదలుపెట్టాను. ప్రతీ కొరియన్ డ్రామా 16 ఎపిసోడ్స్‌గా ఉంటుంది. అంటే మీరు ఒక కొరియన్ ప్రాజెక్ట్‌ను స్క్రీన్‌పై చూడాలంటే రోజులో 16 గంటలు కేటాయించవచ్చన్నది రష్మిక మందన్నా. ఈ కామెంట్స్‌తో ఇక రాబోయే కాలంలో కొరియన్ సినిమాలు కూడా చేసినా ఆశ్చర్యపోనవసరం లేదని రష్మిక హింట్ ఇచ్చేస్తుంది.

# అందుకే ఆ సినిమా ఒప్పుకున్నా..



జయాపజయాల సంగతి అటుంచితే.. మంచి నటిగా మాత్రం గుర్తింపు తెచ్చుకుంది శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అతికొద్ది సమయంలోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నది ఈ భామ. ఈ మధ్యకాలంలో విడుదలైన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీకీ తులసీ కుమారి సినిమాలు అనుకున్నంతగా ఆడకపోయినా.. జాన్వీకి మాత్రం మంచి పేరే తెచ్చిపెట్టాయి. రీసెంట్‌గా కరణ్ జోహార్ నిర్మిస్తున్న ఓ యాక్షన్ డ్రామాలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది జాన్వీ. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో నటించేందుకు తానెందుకుఒప్పుకున్నానో తెలుపుతూ 'కేవలం రొమాంటిక్ పాత్రలే కాదు, ఏజానర్ సినిమాలైనాచేయగలనని నిరూపించుకోడానికే ఈ సినిమాకుసైన్ చేశాను. ఇది యాక్షన్,రివైంజ్, ఇంటెన్స్ డ్రామా. ఇందులో నాది స్ట్రాంగ్ క్యారెక్టర్. ఎనర్జీ, ఎమోషన్, మరింత బలంగా చూపించే అవకాశం ఈ పాత్రలో ఉన్నది' అని జాన్వీ తెలిపింది.

Printer, Published and Owned by AMBATI PUBLICATIONS at H.No. 8-3-214, Mallikarjun Nagar, Godavarikhani, Dist. Peddapalli. Telangana State - 505 209.“
Printers : Ganesh Offset Printers, Godavarikhani. Editor: P. Ramakrishna, RNI No. TELTEL/2021/02031, email : yadavpolaveni123456@gmail.com, Mobile : 7396644411